

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు : 04







### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి

# పల్లె ఉమకు ఘన నివాళులు అర్పించిన పల్లె కుటుంబసభ్యులు

- వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం.
- భారీగా తరలివచ్చిన ప్రముఖులు ,ఎమ్మెల్యేలు ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు
- పెద్ద ఎత్తున రక్తదానం, అన్నదానం ,వస్త్ర దానం వంటి పలు సేవా కార్యక్రమాలు






పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ఘాటు వద్ద నివాళులర్పిస్తున్న నేతలు, అభిమానులు, పల్లె కుటుంబ సభ్యులు

**అనంతపురం ఆగస్టు 30 (ప్రభాతవార్త ప్రతినిధి)**

మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా ఏడవ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతపురం సమీపంలో రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో పల్లె ఉమ ఘాట్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు వియాన్, వన్యా, మాజీ మంత్రి పల్లె వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి,ఆయన సతీమణి సౌభాగ్య రాణి,పల్లె కుటుంబ సభ్యులు,బంధువులు మిత్రులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా అనంతపురం,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు,అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ పార్థసారథి, సత్యసాయి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నగర మాజీ మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న ,ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, జిల్లా గ్రంధాలయ సంస్థల మాజీ చైర్మన్ గౌస్ మొద్దీన్,టీడీపీ క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు స్వామి దాస్, సింగల్ విండో అధ్యక్షులు సావినీటి సంఘం అధ్యక్షులు, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ,బీజేపీ ,జన సేన, సిపిఐ,కాంగ్రెస్ ,వైసీపీ , బీఎస్పీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె వ్యవసాయ క్షేత్రంలో పల్లె కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లె ఉమా జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంతో చక్కగా ఏర్పాట్లు చేశారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు సప్తగిరి,బాలాజీ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ,సిబ్బంది , మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి వ్యక్తిగత సిబ్బంది మోపురి సురేష్ మంజునాథ్ రెడ్డి హర్షద్ భాష,త్రిలోక్ , టీడీపీ నాయకులు రమేష్, బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, సురేష్ తో పాటు పలువురు అభిమానులు రక్తదానం చేశారు. అలాగేమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా 7వ వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ విద్యాసంస్థలు, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బందికి, పివి కేకే ఇంజనీరింగ్ కళాశాలల సిబ్బందికి కళాశాలల నిర్మాణ కార్మికులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా వస్త్ర దానం చేశారు.

**పెద్ద ఎత్తున అన్నదానం....**

పల్లె ఉమా ఏడవ వర్ధంతి సందర్భంగా అనంత పురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి తరలివచ్చిన ప్రజలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు జగదీష్, కాటమయ్య ,వేమయ్య యాదవ్, జాఫర్, నారాయణస్వామి, కేశవరెడ్డి శ్రీరాములు, సిపిఎం జిల్లా నేతలు రాభూపాల్ , నాగేంద్ర,అనంతపురం నగర ప్రముఖ వైద్యులు సుధీంద్ర, రామ్మోహన్ , రాంప్రసాద్ , ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ చాన్సలర్లు హుసేన్ రెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎస్కే,జేఎన్టీయూ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పీవీ కేకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు సేవా కార్యక్రమాలు అత్యంత దిగ్విజయంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వైభవ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. విఐపి ల ఆహ్వానం , భోజనం ఏర్పాట్లను శ్రీ బాలాజీ విద్యాసంస్థల యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,అనురాగ్ ,ప్రిన్సిపాల్స్ సుబ్బారావు, మన్మధేశ్వర్ రెడ్డి ,సంతోష్ కుమార్ రెడ్డి , మనోహర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, ధనుంజయ రెడ్డి, శర్మ, రాఘవేంద్ర, ప్రకాష్, డిగ్రీకళాశాల రమణ, ఇంతియాజ్ , కరీం ,పలువురు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పవర్ ప్లాంట్ కొరకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్




భూమిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులతో కలెక్టర్ వినోద్‌కుమార్

**బుక్కరాయసముద్రం ఆగస్టు 30 ప్రభాతవార్త**

పీఎం కుసుమ్ లో భాగంగా పునరుత్పాదక ఇంధన ఆధారిత పవర్ ప్లాంట్ కొరకు జిల్లా కలెక్టర్ డా,వినోద్‌కుమార్ శనివారం బుక్కరాయ సముద్రం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ సర్వేనంబర్‌లోని 103 కు సంబందించిన 50 ఎకరాల వివరాలను రెవెన్యూఅధికారులద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పి.ఎం.కుసుమ్ యోజనా పథకంద్వారా వ్యవసాయ సౌరశక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.సోలార్ పంపులు గ్రిడ్ కనెక్ట్ చేయబడిన పునరుత్పాదక ఇంధన ఆధారిత పవర్ ప్లాంటును ప్రస్తుతం సేకరించిన సదరు భూమివద్ద ఏర్పాటు చేయన్నుట్లు తెలిపారు. మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ 12 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబందించిన ప్రవేట్ భూమిని రైతులద్వారా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సం దర్భంగా భూమి విక్రయించిన సంబందిత రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులతో ప్లాంట్ ఏర్పాటుకు సంబందించిన అంశాలపై పలు ఆదేశాలు సూచనలు జారీచేశారు. అనంతరం చెన్నంపల్లి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. సచివాలయం పనితీరు గురించి ఆరా తీశారు.పలురికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఇ శేషాద్రి,మండలతాశీల్దారన శ్రీధర్‌మూర్తి,ఎంపిడివో సాల్మన్,మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు డిఈఈ రఘు,ఏఈ ప్రతాఫ్,తదితిరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతకై పోరాడిన యోధుడు పరిటాల : మంత్రి సవిత

- పెత్తందార్ల గుండెల్లో నిద్రించిన వ్యక్తి ఎంపీ బీకే పార్థసారథి - ఆయన వ్యక్తి కాదు ఓ శక్తి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- పరిటాల విగ్రహావిష్కరణ సభలో రవి సేవలను కొనియాడిన దేశం నాయకులు - అంగరంగ వైభవంగా పరిటాల రవి కాంస్య విగ్రహం ఆవిష్కరణ



పరిటాల రవీంద్ర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యేలు పరిటాల సునీత అలిమినేని సురేంద్రబాబు ఎమ్మెస్ రాజులు




▲ సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి



మంత్రి సవితను సన్మానిస్తున్న పరిటాల కుటుంబీకులు

**పెనుకొండ ఆగస్టు 30 ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరిటాల రవీంద్ర జీవితాన్ని త్యాగం చేశారని, పేదల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శనివారం పట్టణంలో మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పరిటాల రవీంద్ర ఎనిమిది అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ తతనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో పరిటాల రవి కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు ఆమెవెల్లడించారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. పేదల గుండెల్లో రవన్న చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆ మహనీయుడి కాంస్య విగ్రహం ఏర్పాటుతో తన జీవితం ధన్యమైందన్నారు. తన కుటుంబానికి, పరిటాల రవి కుటుంబానికి సత్సంబంధాలున్నా యన్నారు. తన రాజకీయ అరంగేట్రం రవన్న సూచన, స్ఫూర్తితోనే జరిగిందన్నారు. పరిటాల రవి చూపిన దారిలోనే ఆయన సతీమణి, ఎమ్మెల్యే సునీత, తనయు శ్రీరామ్ పనిచేస్తూ, పేదల అభ్యున్నతి కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. ప్రధానంతరం సభలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి మాట్లాడుతూ పెత్తందార్ల గుండెల్లో నిద్రించారని కొనియాడారు. పరిటాల రాజకీయ రంగ ప్రవేశానికి ముందు పెనుగొండ నియోజకవర్గంలో పెత్తందారులు దౌర్జన్యాలు దోపిడీలు దమనకాండ యదేచ్ఛగా కొనసాగించారని రవి రాజకీయ రంగ ప్రవేశంతో పెత్తందారులు తోకముడిచారన్నారు ఆయన మంత్రిగా ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎంతో సేవలు చేశారని తెలియజేశారు తనకు సైతం రాజకీయంగా ఎదగదలకు దోహదపడ్డారన్నారు సభలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవి అన్నగారిన కులాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు అయినా ఒక వ్యక్తి కాదని ఓ శక్తిగా పోరాటం చేశారన్నారు విప్లవ యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు ఆయన ఆశయ సాధన కోసం తాము నిరంతరం కృషి చేస్తామన్నారు పరిటాల రవిని నియోజకవర్గ ప్రజలు గుండెల్లో దాచుకొని ఈ రోజు కాంస్య విగ్రహాన్ని ఆవిష్క రిస్తున్నా రంటే తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాంస్య విగ్రహాన్ని స్థాపించిన మంత్రి సవిత జీవితాంతం మాకు గుర్తుండి పోతుందన్నారు. సభలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కృషి చేశారన్నారు ఆయన సేవలు వల్లే పార్టీ జిల్లాలో పటిష్టంగా తయారయింది అన్నారు.

**మంత్రి సవిత ఆధ్వర్యంలో ర్యాలీ**

పట్టణంలోని పెట్రోల్ బంక్ నుంచి దర్గా సర్కిల్ వరకు మంత్రి సవిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో పెనుగొండ రాప్తాడు నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు జోహార్ రవన్న అంటూ కార్యకర్తల చేసిన నినాదాలతో పట్టణం మార్మోగింది. ర్యాలీలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జెండాలు ప్రదర్శించారు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు..మంత్రి సవితాను సన్మానించిన పరిటాల కుటుంబీకులు పట్టణంలో మాజీ మంత్రివర్యులు పరిటాల రవీంద్ర 8 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితను పరిటాల కుటుంబీకులు పరిటాల రవీంద్ర సతీమణి పరిటాల సునీత కుమారులు పరిటాల శ్రీరామ్ పరిటాల సిద్ధార్థ లు ఆమెను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలమినేని సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీ ధర్మావరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పరిటాల సిద్ధార్థ పరిటాల కుటుంబీకులు తెదేపా మండల కన్వీనర్ దండు ఈశ్వర్ ప్రసాద్ తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ మావటూరు గోపాల్ శ్రీరామ్ యాదవ్ తివేంద్ర సోమశేఖర్ నాయుడు ప్రజాప్రతినిధులు, పరిటాల రవి అభిమానులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శాంతి భద్రతలపై దృష్టి సారించండి

- ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు చేపట్టండి
- ఎస్పీని కోరిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



ఎస్పీని కలిసి వస్తున్న వైసిపి నేతలు

**అనంతపురం సిటీ, ఆగస్టు 30 ప్రభాతవార్త**

జిల్లాలో ఇటీవల కాలంలో తలెత్తుతున్న శాంతి భద్రతల సమస్యలపై దృష్టి సారించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి జిల్లా ఎస్పీ జగదీష్‌ను కోరారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపి, కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్యలు శనివారం జిల్లా ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఎస్పీ దృష్టికి వారు తీసుకెళ్లారు. ప్రధానంగా ఇటీవల కాలంలో అనంతపురం అర్బన్‌తోపాటు కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో చోటు చేసుకుంటున్న ఘటనలను వారు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. కొందరు పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యేలు చెప్పిందే వేదవాక్కుగా వ్యవహరిస్తుండటం వల్ల శాంతి భద్రతలకు భంగం కలుగుతోందని ఎస్పీకి వివరించారు. అదే విధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై దృష్టి సారించాలని వారు కోరినట్లు తెలుస్తోంది. అదే విధంగా ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే అంశంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు కూడా ఎ స్పీ దృష్టికి వారు తీసుకెళ్లారు. సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించి కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్పీని వారు కోరినట్లు తెలుస్తోంది. అదే విధంగా పలు అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. వీరితోపాటు లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గాజుల ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనంలో పాల్గొనండి

**ఎక్కడా అవాంఛనీయ ఘటనలు, అపశృతులు లేకుండా చూసుకోవాలి**

**అనంతపురం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్యే ఆదేశం**

**అనంతపురం ఆగస్టు 30 ప్రభాతవార్త**



అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్

పోలీసు నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనంలో పాల్గొనాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆదివారం నగరంలో వినాయక నిమజ్జనం జరుగుతున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులకు, ప్రజలకు పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. నగరంలో జరిగే శోభాయాత్రను ప్రజలంతా వీక్షించే విధంగా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారన్నారు. మండపాల నిర్వాహకులు కచ్చితంగా పోలీసులు నిబంధనలు పాటించాలన్నారు. పోలీసులు, ఇతర అధికారులు నిర్ణయించిన విధంగా రాచానపల్లి, పంపనూరు సమీపంలో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. ఊరేగింపులో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. డీజేలు ఇతర వాటి విషయంలో పోలీసులు సూచనలు పాటించాలన్నారు. నిమజ్జనం సమయంలో కాలువ వద్ద పిల్లలు, వృద్ధులు లేకుండా చేసుకోవాలన్నారు. అలాగే పోలీసులు సూచించిన సమయంలోనే నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు, అపశృతులకు పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని.. అలాగే ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# తాడిపత్రిలో రాజకీయాలు చేయడానికి పెద్దారెడ్డి అనర్హుడు

- పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే అతని వల్ల నష్టపోయిన బాధితులే అడ్డుకొని తీరుతారు - మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**




మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

సాక్ష్యాత్తు భారత దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి అనుమతి ఇచ్చినా వైసిపి హయాంలో తెలుగుదేశం నాయకుడు పొట్టి రవిని తాడిపత్రిలోకి రానివ్వకుండా అడ్డుకున్న ఘనత పెద్దారెడ్డిది అంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దారెడ్డికి తాడిపత్రిలోకి వెళ్లడానికి సుప్రీంకోర్టు అనుమతించింది అంటూ వస్తున్న విషయాలపై జె.సి ప్రభాకర్‌రెడ్డి స్పందించారు. శనివారం జె.సి నివాసంలో పాత్రికేయుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రిలో వైసిపి హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని పెద్దారెడ్డి చేసిన అక్రమాలు అన్ని ఇన్ని కావు అంటూ జె.సి ఫైర్ అయ్యారు. మహిళలు అని చూడకుండా తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా కౌన్సిలర్లను పరిగెత్తించి కొట్టి, ఆ తరువాత జైలుకు పంపించిన ఘనత పెద్దారెడ్డిది అని, తాడిపత్రికి పెద్దారెడ్డి వస్తే ఆయన వల్ల నష్టపోయిన బాధితులే అడ్డుకుంటారని జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సారాయి అమ్మిన, గుళ్ళలోని హుండీలను దోచుకున్న ఘనత పెద్దారెడ్డిదే అని, అధికారంలో వున్నప్పుడు అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకున్నానని, 75 ఏళ్ల వయసున్న నన్ను పోలీసు వాహనంలో జిల్లా అంతా తిప్పి రాత్రి 9 గంటల ప్రాంతంలో పెద్దపప్పూర్ పోలీస్‌స్టేషన్ వద్ద వదిలిపెట్టారని జె.సి అన్నారు. తాడిపత్రిలో రాజకీయాలు చేయడానికి పెద్దారెడ్డి కుటుంబానికి అర్హత లేదని, వైసిపి హయాంలో తాడిపత్రిని భ్రష్టు పట్టించి, అండర్ డ్రైనేజీని సర్వ నాశనం చేశాడని జె.సి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీఎస్సీలో నకిలీ పీహెచ్ సర్టిఫికెట్ వెలుగులోకి

- మూడో రోజు కొనసాగిన సర్టిఫికెట్ల పరిశీలన

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**

నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో జరుగుతున్న మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన మూడవరోజు శనివారం కూడా కొనసాగింది. 807 పోస్టులకు 757 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని కాల్ లెటర్లు పంపించడం జరిగింది. మొదటిరోజు 625 మంది అభ్యర్థులకు గాను 620 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండో రోజు కొత్తగా 124 మంది అభ్యర్థులతో పాటు గైరహాజరు అయిన ఐదు మంది అభ్యర్థుల్లో కూడా సర్టిఫికెట్లు పరిశీలనకు పిలవడం జరిగింది. అందులో కూడా 9 మంది అభ్యర్థులు గైరహాజరయ్యారు. అలా గైరహాజరు అయిన 9 మంది అభ్యర్థులను మూడోరోజు సర్టిఫికెట్ల పరిశీలనకు పిలవడం జరిగింది. అందులో అభ్యర్థులు హాజరయ్యారు. మిగిలిన మరో ఇద్దరు అభ్యర్థులు నాట్ విల్లింగ్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 36 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను రెండోసారి పరిశీలించడం జరిగింది. నకిలీ పీహెచ్

**సర్టిఫికెట్ వెలుగులోకి :**

మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన 24 మంది పీహెచ్ అభ్యర్థుల సర్టిఫికెట్లను కర్నూలు, అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులకు శుక్రవారం రెఫర్ చేయడం జరిగింది. అందులో పీహెచ్ కు సంబంధించిన 14 మంది అభ్యర్థులు కొత్తగా పీహెచ్ సర్టిఫికెట్లు తీసుకొని రాగా అందులో ఒక అభ్యర్థికి 10 శాతం మాత్రమే వికలత్వం ఉన్నట్లు డాక్టర్లు ధ్రువీకరిస్తూ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ అభ్యర్థి ఇంతకుముందు దర ఖాస్తు సమయంలో 45 శాతం వికలాత్వం ఉన్న సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసు కున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు గుర్తించి వీరి దరఖాస్తును తిరస్క రించినట్లు డీఈఓ ఎం.ప్రసాద్ బాబు తెలిపారు. అదేవిధంగా మరో ఇద్దరు అభ్యర్థుల పైన ఫిర్యాదులు వచ్చాయని వాటిపైన విచారణ చేస్తున్నామన్నారు.

## వ్యవసాయ పరిశోధన కార్యక్రమం

- వ్యవసాయక శాస్త్రవేత్త విజయ శంకర్ బాబు




శిక్షణ సమీక్ష నిర్వహిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త విజయశంకర్ బాబు



సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 30 ప్రభాతవార్త

స్థానిక జిల్లా వ్యవసాయ కార్యాలయం నందు జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన డివిజన్ మరియు మండల వ్యవసాయ అధికారులకు వివిధ పంటలపై శిక్షణ కార్యక్రమము మరియు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త విజయ శంకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం వివిధ పంటలు వివిధ దశలలో ఉన్నాయి మరియు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యామ్నాయ పంటల గురించి వివరించడం జరిగింది జిల్లా నందు వేరుశనగ పూత దశ నుంచి ఊడలు దిగే దశలో ఉన్నాయి కావున రైతుల కు జిప్సం వాడకంపై అవగాహన కల్పించవలసిందిగా తెలియజేయడమైనది. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరి మాట్లాడుతూ వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం సమగ్ర కలుపు నివారణ చర్యలు మరియు చీడపీడల నివారణ గురించి వివరించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా వివిధ పంటలలో పాటించవలసిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అలాగే ఎరువుల వాడకంలో భాగంగా రైతులకు అధిక ఎరువుల వాడకం వలన కలిగే నష్టాలు గురించి మరియు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాలైన జాతీయ ఆహార భద్రతా పథకం, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ పథకం, విత్తన పంపిణీ, పొలం పిలుస్తోంది కార్యక్రమం, పొలంబడి మరియు ఈ పంట నమోదు ప్రక్రియల ప్రగతి పై సమీక్ష నిర్వహించడం జరిగింది మరియు మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. అలాగే స్పిక్ ఎరువుల కంపెనీ ప్రతినిధుల సమక్షంలో సుమారు 100 రైతు సేవ కేంద్ర సిబ్బందికి ఎరువుల పంపిణీ కొరకు ఈ పి ఓ ఎస్ మిషన్లను జిల్లా వ్యవసాయ అధికారి వారి చేత పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ , వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట విజయ శంకర్ బాబు కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డి పల్లి ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్జీపీసీ మేనేజర్ సేవలు మరువలేనివి



ఎన్జీపిసి మేనేజర్ శాంతకుమారిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని ఎన్జీపీసీ మేనేజర్ శాంత కుమారి సేవలు మరువలేనివి అని డీడీ కుష్బూ కొఠారి పేర్కొన్నారు. శనివారం నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో ఎన్జీపీసీ మేనేజర్ శాంత కుమారి పదవి విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీడీ కుష్బూ కొఠారి మాట్లాడుతూ.. ఎన్జీపీసీ మేనేజర్ శాంత కుమారి శాంతి కుమారి 39 సంవత్సరాలు ఉద్యోగ సర్వీస్ పూర్తి చేసుకుని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పదవీ విరమణ పొందుతున్నారన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎన్జీపీసీ మేనేజర్ శాంత కుమారి మాట్లాడుతూ.. తన 39 సంవత్సరాలు ఉద్యోగ సర్వీసులు తనకు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారులకు, జిల్లా పరిషత్ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డీడీ కుష్బూ కొటారి మేనేజర్కు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామునాయక్, జిల్లా కార్యాలయం అకౌంట్ ఆఫీసర్, పర్యవేక్షకులు, ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు, శాంతి కుమారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎరువులు మందుల దుకాణాలు తనిఖీ

అనంతపురం రూరల్, ఆగస్ట్ 30 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట్ కుమార్ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ యం. నాగభూషణం, ఎస్సై గోపాలుడు మరియు విజిలెన్స్ వ్యవసాయ అధికారి వాసు ప్రకాష్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, శ్రీ లక్ష్మీ రంగా ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణం లో సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల 14:35:14 1,15,200/10:26:26 1,08,000/ విలువగల ఎరువులను స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగినది. అనుమతి లేని ఎరువులు లేదా పురుగు మందులను అమ్మినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## బిసి సెల్ అధ్యక్షులుగా చెరుకూరి ఆదినారాయణ

బుక్కరాయసముద్రం ఆగష్టు 30 ప్రభాతవార్త



వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షునిగా బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన చెరుకూరి ఆదినారాయణ నియమిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారిచేశారు. శనివారం మండల కేంద్రంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మండల బీసీ సెల్ అధ్యక్షునిగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.ఈ సందర్భంగా చెరుకూరి ఆదినారాయణ మాట్లడుతూ మండల వ్యాప్తంగా వైసీపీ పార్టీ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు.బుక్కరాయసముద్రం నకు బీసీ సెల్ అధ్యక్షల పదవి రావడంతో బీసీ సామాజిక వర్గం హర్షం వ్యక్తంచేశారు.

## దళితుల పై దాడిచేయాల్సిన అవసరం పోలీసులకు లేదు

- రూరల్ డిఎస్పి వెంకటేష్లు,సిఐ పుల్లయ్య



విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న డిఎస్పి వెంకటేషులు,సిఐ పుల్లయ్య

బుక్కరాయసముద్రం ఆగష్టు 30 ప్రభాతవార్త

చెన్నంపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనంలో దళితులపై దాడిచేయాల్సిన అవసరం పోలీసులకు లేదని అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేష్లు,బుక్కరాయసముద్రం సిఐ పుల్లయ్య తెలిపారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లడుతూ వినాయక నిమజ్జనం సందర్బంగా చెన్నంపల్లి గ్రామంలో నిమజ్జనం పూర్తిచేయాలని పోలీసులు ఎస్సీ కాలనివాసులకు చెప్పారని డిఎస్పి తెలిపారు.అయితే ఇద్దరు యువకులు పోలీసుల పై రంగులు చల్లడం,ఆ పై పోలీసుల కాలర్ పట్టుకోవడంతో ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకోవడానికి యత్నించారు.దీంతో గ్రామంలో మహిళలు కొందరు ప్రజలు పోలీసులను అడ్డుకున్నారు.అంతే తప్ప, పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఎవరి పైన దాడి చేయలేదు,మండలంలో చెన్నంపల్లి గ్రామం అత్యంత సమస్య ఆత్మకమైన గ్రామం కావడంతో గొడవలు జరగకుండా పోలీసులు త్వరగా నిమజ్జనం చేయాలని కోరారుతప్ప మరేమీలేదన్నారు.ఈ ఘటన పై విచారణ చేస్తున్నామని కొందరు వ్యక్తులు అబద్దపు ప్రచారాలు అసత్యాలు సామాజిక మాద్యమాల్లో పెడుతున్నారని తెలిపారు.పోలీసుల ప్రతిష్ట దెబ్బతినే విదంగా ఆరోపనలుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పెన్షనర్ల భవన్‌లో ఐఎఫ్‌టియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు



శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న ఐఎఫ్‌టియు నేతలు

అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో పెన్షనర్ల భవన్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను 30, 31 రెండు రోజులు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు( శనివారం) జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులపై వాటి ప్రభావం, కర్తవ్యాలు వీటి మీద ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి.రమణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 11 సంవత్సరాల పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారు వర్గాలకు, బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధానాలను తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న మెజార్టీ శ్రామిక వర్గానికి, రైతాంగానికి తీవ్రంగా నష్టం చేయడం జరిగిందన్నారు. మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకిస్తున్న గొంతులను, ప్రజాస్వామిక వాదులను తీవ్రంగా అణిచివేస్తూ ఊపా నల్ల చట్టం ద్వారా ప్రజల హక్కులను అణిచివేయడం జరుగుతోందన్నారు. . బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడంతో కార్మిక హక్కులు సౌకర్యాలు నిర్వీర్యం అపోయాయన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించమని కోరుతూ ఉంటే వీటికి వ్యతిరేకంగా వ్యవసాయ మార్కెట్ చట్టాలను తీసుకువస్తూ ఆదాని అంబానీ కంపెనీలకు మేలు చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీనితో రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి అనుకూలంగా వ్యవహరిస్తూ భారత సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం జరుగుతోందన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశ ఎగుమతుల మీద 50 శాతం పన్నులు వేస్తున్న దాన్ని వ్యతిరేకించి మాట్లాడలేని పరిస్థితిలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడి కనుసన్నుల్లో మోడీ ప్రభుత్వం కొనసాగడం సిగ్గు చేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా అనేక దేశాల అంతర్గత విషయాల్లో కలగజేసుకుంటూ యుద్ధాలను ప్రేరేపిస్తూ ఆయుధ వ్యాపారాన్ని కొనసాగిస్తూ పాలస్తీనా, ఉక్రెయిన్ ఇరాన్ దేశాలలో రక్తపుటేరులు పారిస్తూ లక్షల మంది పౌరుల చావులకు అమెరికా దేశం కారణమవుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అమెరికా యుద్ధం ప్రమాదాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ మాట్లాడడం జరుగుతున్నా..మోడీ మతోన్మాద ఫాసిస్ట్ చర్యలను, అమెరికా యుద్ధం మాదం చర్యలను వ్యతిరేకిస్తూ బలమైన ప్రజా ఉద్యమాలను, కార్మిక ఉద్యమాలను నిర్మించడానికి ఐఎఫ్‌టియు రాజకీయ శిక్షణ తరగతులు కార్యకర్తలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు ఏసురత్నం వ్యవహరించారు. నగర అధ్యక్షులు దావీద్, ఉపాధ్యక్షులు నాగరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగమయ్య, రామిరెడ్డి, నరసప్ప, రఘునాథరెడ్డి, తిరుపాలు, సురేష్, మారుతి పాల్గొన్నారు.

## క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు పరిశీలించిన ఎంఈఓ



మాట్లాడుతున్న మండల విద్యాధికారి-2 సాయికృష్ణ

కూడేరు, ఆగస్టు 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాఠశాలలు కూడేరు, జల్లిపల్లిక్లస్టర్, కాంప్లెక్స్ సమావేశాలను మండల విద్యాధికారి-2 సాయికృష్ణ సందర్శించారు. కూడేరు కాంప్లెక్స్, జల్లిపల్లి కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించి ఉపాధ్యాయులకు తగు సూచనలు తెలియజేసారు. కాంప్లెక్స్ సమావేశానికి మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరయ్యారు. కాంప్లెక్స్ సమావేశంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కూడేరు శ్రీదేవి, కవిత ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు.

## రికార్డ్ స్థాయిలో లడ్డు వేలం పాట

నంబులపూలకుంట, ఆగస్టు 30 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండల పరిధిలోని ధనియాన్ చెరువు పంచాయతీ గోవిందరాజులపల్లి గ్రామంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2 లక్షల 65 వేలు లడ్డు వేలం పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. గోవిందరాజులపల్లిలో గత ఏడాది మండలంలో అత్యధిక ధర పలికిన లడ్డు ఈసారి గత ఏడాది కంటే మరో లక్ష రూపాయలు అదనంగా పాట పాడటం విశేషం. రంగం రెడ్డి, సిద్ధారెడ్డి వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు.

## రాప్తాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ బూత్ స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి



సమావేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు.

అనంతపురం రూరల్, ఆగస్ట్ 30 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ మరియు బూత్ లెవెల్ స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశాలలో పార్టీ బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, మరియు ప్రజలకు బాబు చేసిన మోసాలు చేరవేయడం వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా మాట్లాడుతూప్రతి బూత్ స్థాయిలో బలమైన నిర్మాణం ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తప్పనిసరి అని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు పార్టీకి పునాది స్తంభాలు అవుతారని, వారి చురుకైన పాత్ర పార్టీ విజయంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.గ్రామస్థాయిలో ప్రస్తుతం పెద్ద ఎత్తున వస్తున్న ఫారం 7 దరఖాస్తులపై బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. నకిలీ ఫారం 7లను అరికట్టడంతోపాటు, పార్టీ కార్యకర్తలు సజాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన హితవు పలికారు.అదే సమయంలో, మన పార్టీ కి సంబందించిన తొలగించిన ఓట్లను గుర్తించి వాటిని తిరిగి చేర్చేలా కృషి చేయాలని ఏజెంట్లకు పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కు కాపాడడం ప్రతి కార్యకర్తబాధ్యతగాభావించాలని ఆయన గుర్తుచేశారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసినవాస్తవాలనుబయటపెట్టడానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామగ్రామానికీతీసుకెళ్లాలనిఆయనపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా చంద్రబాబు తప్పుడుహామీలు, మోసపూరితవిధానాలు ప్రజలకు తెలియజేయడం ద్వారావారివిశ్వాసాన్ని మరింత బలపరచడం పార్టీ లక్ష్యమని స్పష్టంచేశారు.అంతేకాకుండా, రాప్తాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శక్తివంతమైన గ్రామ స్థాయి కమిటీ ల నిర్మాణం ద్వారా ప్రజల మధ్యకు చేరుకుని, సమస్యలనుపరిష్కరించడంలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రకాష్ రెడ్డి మాట్లాడారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి మరియు మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ మండల, గ్రామ అనుబంధ విభాగాలు అధ్యక్షలు,తదితులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపికి జీవం పోసిన పరిటాల రవీంద్ర

- మంత్రిగా నిరుపేదల సంక్షేమం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి
- ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి



పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు.

పామిడి, ఆగస్టు 30 ప్రభాతవార్త

నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో కార్మికశాఖ మంత్రిగా రాయలసీమలో రాజకీయాలను సైతం శాసించిన పరిటాల రవీంద్ర అనంతపురం జిల్లాలో తెలుగుదేశంపార్టీకి జీవం పోశారని ఆపార్టీ నేతలు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన ఆపార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పదిలం చేసుకున్న నందమూరి తారక రామారావు అప్పటి కాంగ్రెస్ అరాచక పాలనకు చరమగీతం పాడాలన్న లక్ష్యంగా తెలుగుదేశంపార్టీని స్థాపించి అనతికాలంలో ప్రజాభిమానంతో అధికారాన్ని చేపట్టి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించారని ఈక్రమంలో టిడిపిలో చేరిన పరిటాల రవీంద్ర అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. నిరుపేదల అభ్యున్నతికి పాటుపడుతూనే అనేక సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసి వారి జీవితాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచిన పరిటాల రవీంద్ర మహోన్నతుడని కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశ నలుమూలల చాటిచెప్పిన నందమూరి తారక రామారావు పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధి అమలైన పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగును నింపగా వారంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా టిడిపి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తూ మంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడిన పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గౌస్‌ఫీర, కొట్టం మాలిక్, బొమ్మా మోహన్, చీమల రాము, రామాంజనేయులు, నల్లబోతుల శ్రీనివాసులు, హమాలీ గోపాల్, కుమార్, రమణ, తిమ్మప్ప, రాజు, సంజీవ, సురేష్‌నాయక్, శివ అభిరామ్, పురుషోత్తం, జగదీష్, వడ్డే అంజి, లవన్‌కుమార్, చంద్రశేఖర్, రాము, జయరాముడు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన ఎపి దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగష్టు 30 ప్రభాతవార్త



కార్పోరేషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్‌ను ఎపి దివ్యాంగుల హక్కుల పోరాట సమితి దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కలసి చైర్మన్‌గా అనంతపురం వాసి ఎన్నికైనందుకు అసోషియేషన్ తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు వినతులు అర్హత కలిగిన ఏ దివ్యాంగుని పింఛన్ తొలగింప రాదని, జిల్లాలో దివ్యాంగుల కమిటీ హాల్ ఏర్పాటు చేసి దివ్యాంగుల అభ్యున్నతికి తోడ్పడాలని పలు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షఫీ, జిల్లా అధ్యక్షులు సాకే ఆంజినేయులు, మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మిదేవి, ఉమ్మడి అనంత జిల్లా కోఆర్డినేటర్ ఎస్.హరినాథరెడ్డి, నగర కార్యదర్శి షర్ఫున్నీసా, ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు అల్లావుద్దీన్, కమిటీ మెంబర్లు, ఈశ్వర్, రసూల్, నరేష్, అక్కులన్న, రామిరెడ్డి, అబ్రహం, ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 30 ప్రభాతవార్త



లారీలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి వై బి పి టి ఏ. ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం అనంతపురము జిల్లా మరియు టౌన్ లో ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో భాగముగా 3 ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేయడమైనది. తనిఖీలలో 2 ఎరువుల దుకాణాలలో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి విజిలెన్స్ చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తించడం జరిగినది. ఇది క్లాస్ 3 , 4, ఎఫ్ సి ఓ యాక్ట్, 1985 మేరకు.2.23 లక్షల విలువ గల వివిధ రకముల 6.20 మెట్రిక్ టన్ ల ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగినది. తదుపరి విజిలెన్సు , ఎంఫోర్సుమెంట్ అధికారి వై బి పి టి ఏ. ప్రసాద్ ప్రసన్నాయపల్లిలో గల రైల్ హెడ్ కు శనివారం వచ్చిన 500 మెట్రిక్ టన్నుల ఆర్ సి డి ఫ్ యూరియాను పరిశిలించి వాటిని సక్రమంగా సరఫరా చేయాలని చెప్పడమైనది. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడలా సంబదిత బాధ్యులపై భారతీయ న్యాయ సంహిత చట్టం, 2023, ఎఫ్. సి. ఓ., 1985 మరియు ఈసీ యాక్ట్ 1955 మేరకు కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా అధికారి వైబిపిటి ఏ.ప్రసాద్ హెచ్చరించారు. తనిఖీలలో పాల్గొన్న డి.ఎస్.పి. ఎం.నాగభూషణం ఎస్సై. జి.గోపాలుడు, వ్యవసాయ అధికారి జే. వాసు ప్రకాష్; విజిలెన్సు సిబ్బంది మరియు ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్, ఎం ఓ ఏ. వెంకటకుమార్ పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

ఎంఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి

అనంతపురం రూరల్, ఆగస్ట్ 30 ప్రభాతవార్త



వినాయకుని దర్శించుకుంటున్న దృశ్యం

వినాయకుని ఆశీస్సులు రుద్రంపేట గ్రామ పంచాయతీ లోని ప్రజలందరిపై ఉండాలని వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎన్ఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాధిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్ బీ తెలిపారు. శనివారం రుద్రంపేట పంచాయతీలో ఏర్పాటు చేసిన వినాయకుల మండపాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని, స్వామివారి ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరము గ్రామంలో ఏర్పాటు చేసే వినాయకుల ఉత్సవ కమిటీ సభ్యులకు వినాయక విగ్రహాల ఏర్పాటుకు, అదేవిధంగా అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందించడం జరుగుతుంది, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గ్రామంలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు, అన్నదాన కార్యక్రమానికి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు లక్ష రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలకు పూలమాలలు వేసి దర్శించుకుని లడ్డు ప్రసాదము అందజేశారు.ఆ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరూ పై ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.

## సృశ్య సృంగముని జ్ఞాపకార్థం అన్నదానం



అన్నదానం చేస్తున్న రామ్‌చరణ్ యాదవవ్

శింగనమల, ఆగస్టు 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని శింగనమల క్రాస్‌లో శనివారం శ్రీసృశ్య సృంగముని, శ్రీరంగరాయల వారి జ్ఞాపకార్థం రామ్‌చరణ్ యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 9 వారాలుగా ప్రతి శనివారం శింగనమల క్రాస్‌లో ప్రజలకు అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్ హాజరై స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ సంజీవులు, బోయ రుషింగప్ప, మునిరాజు, కుమ్మర గురుస్వామి, శివపురం రాముడు, ప్రసాద్, వడ్డే ఆదినారాయణ, పూజారి నారాయణస్వామి, కాయల రమణ యాదవ్, నగేష్, గురుస్వామి, ఆది, ముత్యాలు, నరేష్, ఆటో రుషింగమయ్య, గంగరాజు, బెస్త శివ, నల్లప్ప, ఎరిస్వామి, శంకర్, రఫి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఆటో డ్రైవర్‌ను కాపాడిన పోలీసులు

బుక్కరాయసముద్రం ఆగష్టు 30 ప్రభాతవార్త



ఆటో డ్రైవర్ నారాయణస్వామి

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామ సమీపంలో ఉన్న నరసమ్మగుడి వద్ద శనివారం కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన దండువారిపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ నారాయణస్వామి అనే వ్యక్తిని బుక్కరాయసముద్రం పోలీసులు కాపాడారు.ఆటోను రోడ్డు ప్రక్కన నిలిపి వేపచెట్టుకు ఉరివేసుకుంటుండగా స్థానికులు గమనించి అడ్డుకొనగా వారి మాటలను పట్టించుకోకుండడంతో పోలీసులకు సమాచారం అందించారు.సిఐ పుల్లయ్య ఆదేశాల మేరకు కలెక్టర్ ఎస్కార్ట్‌లో ఉన్న కానిస్టేబుల్ శీను ఆటో డ్రైవర్ నారాయణస్వామిని కాపాడి పోలీస్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **217 to 222/General Funds //2025-26/TO** |
| 2. | Scope of work | Providing 5 no's of tractors with trailor on hire basis for door to collection in 1 to 6 circle for Maintenance of sanitation in Anantapuramu Municipal Corporation |
| 3. | No. of Works | **06 Nos.** |
| 4. | Estimate Cost | **Rs. 9.50 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ ***https://tender.apeprocurement.gov.in***

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

04ATP13_04ATP13.qxd 30-08-2025 PM 10:36 Page 1



# మడకశిర నగర పంచాయతీని సర్వసుందరంగా అభివృద్ధి చేద్దాం... ఎమ్మెల్యే



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.

**మడకశిర టౌన్ ఆగస్టు 30 ప్రభాతవార్త.**
మడకశిర నగర పంచాయతీ లోఅవసరమున్న చోట తప్పకుండా వీధి దీపాలు ఏర్పాట్లు చేయాలి ,కౌన్సిలర్లు సచివాలయ ఉద్యోగులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు.80 వేల లోపు ఉన్న వర్కులకు కూడా టెండర్ ప్రక్రియలో పారదర్శకంగా మున్సిపాలిటీలో టెండర్లు పిలవడం జరిగిందని అన్నారు.గత వైసిపి ప్రభుత్వ పాలనలో మున్సిపాలిటీలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయకుండా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంచెంచలుగా ప్రణాళికబద్ధంగా ఒక్కొక్క అభివృద్ధి కార్యక్రమం నెరవేర్చుకుంటూ వస్తున్నమన్నారు.మున్సిపల్ సిబ్బంది విద్యుత్ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని మడకశిర నగర పంచాయతీలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను అధిగమించాలని అన్నారు.గతంలో 99 వేలకు పనులు చేసిన వాటన్నింటిమీద విజిలెన్స్ ఎంక్వయిరీ జరగాలన్నారు.వైసీపీ నాయకులు ఐదు సంవత్సరాలలో ప్రజలకు జవాబిదారితనంతో పని చేసి ఉంటే ఇప్పుడు ఈ సమస్యలు నెలకొనేవే కాదు అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను రాత్రి పగలు తిరిగి అంచలంచలుగా అభివృద్ధి పనులునెరవేర్చుకుంటూ వస్తున్నాం.వర్షాకాలం వచ్చినందున దోమలు నివారించేందుకు ప్రతి వార్డులలో ప్రతిరోజు ఫాగింగ్ చేయాలని దోమలు నివారించాలని సూచించారు. అంబేద్కర్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్, జ్యోతిరావు పూలే సర్కిల్ నందు వీధి లైట్ల ఏర్పాటు చేయాలని సూచించారు. చర్చ్ కాంపౌండ్ లో ఇంతకుముందు పర్యటించినప్పుడు వర్షపు నీరు నిలబడి ఇళ్లలోకి పోతున్నాయని ప్రజలు తెలపడంతో మున్సిపల్ సిబ్బంది శాశ్వతమైన పరిష్కారం చూపాలని సూచించారు.తాగునీరు ,డ్రైనేజ్ సమస్య, వీధి దీపాల ఏర్పాట్లు ఎక్కడ అవసరం ఉంటే అక్కడ తప్పకుండా ఏర్పాటు చేయాలి.గ్రీన్ అంబాసిడర్లకు భద్రత జాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్, వెంకట లక్ష్మమ్మ, ప్రభావతి, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, సుభద్ర నాగేంద్ర, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర కుటుంబంతో ఉన్న అనుబంధం మరువలేనిది

## పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు




పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ సమావేశంలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీలో కీలక నాయకుడుగా ప్రజా సంక్షేమం కోసం పోరాటం చేసిన పరిటాల రవీంద్ర కుటుంబంతో ఉన్న అనుబంధం మరువలేనిదని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం పెనుగొండలో పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణలో మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారది, ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ, ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరాములు, సిద్దార్థ్, టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్నారు. పరిటాల రవీంద్ర 67వ జయంతి సందర్బంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కన్నీళ్లు తుడిచేందుకు భూస్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ఎంతో వీరోచితమైనదని అభివర్ణించారు. పరిటాల రవీంద్ర జిల్లాలో కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సందర్భంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చారని పార్టీ పటిష్టతకు పరిటాల రవీంద్ర వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. ఆయన సతీమణి పరిటాల సునీతమ్మ, వారసుడుగా పరిటాల శ్రీరామ్ రాజకీయాలలో చురుకుగా ప్రజల కోసం పాటుపడుతున్నారని అన్నారు.

# జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 30 ప్రభాతవార్త**



వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ వినోద్ కుమార్

జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఎంపీడీవోలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) అంశాలలో భాగంగా కౌశలం సర్వేకి సంబంధించి జిల్లాకు 1,14,145 మంది సర్వే చేపట్టాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటివరకు 44,292 మంది సర్వే పూర్తి చేయగా, ఇంకా పెండింగ్ ఉన్న 69,853 మంది సర్వేని రోజుకు 10 వేల చొప్పున లక్ష్యం నిర్దేశించుకుని వేగవంతంగా చేపట్టాలన్నారు. తల్లికి వందనం పేమెంట్ ఫెయిల్యూర్ రిపోర్ట్ కి సంబంధించి పెండింగ్ ఉన్న ఆధార్ మ్యాపింగ్ ను పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం సంబంధించి మదర్, చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ ను, గ్రీవెన్స్ పెండింగ్ ను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ కు సంబంధించి రోజువారి పురోగతిని మరింత పెంచాలన్నారు. సిటిజన్స్ ఈ కేవైసీ రిపోర్ట్, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్ ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా నమోదయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఈ డిస్ట్రిక్ మేనేజర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ గెస్ట్ హౌస్‌కు నూతన శోభ

## - రూ.25 లక్షలతో మరమ్మత్తులు - రేపు పున:ప్రారంభం కానున్న గెస్ట్ హౌస్



జడ్పీ గెస్ట్ హౌస్



జడ్పీ గెస్ట్‌హౌస్‌లో ఆధునిక సౌకర్యాలు

**అనంతపురం సిటీ, ఆగస్టు 30 ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ అతిథి గృహం నూతన శోభను సంతరించుకుంది. గతంలో శిథిలావస్తకు చేరుకోవడంతో అతిథి గృహం నిరుపయోగంగా మ ఆరింది. ఇటీవల జడ్పీ సర్వ సభ్య సమావేశంలో పలువురు సభ్యులు అతిథి గృహానికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని చైర్మన్ బోయ గిరిజమ్మ దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ సైతం ప్రత్యేక చొరవ తీసుకుని గెస్ట్ హౌస్ మరమ్మత్తులకు రూ.25 లక్షలు మంజూరు చేశారు. దీంతో శిథిలావస్తకు చేరుకున్న గెస్ట్ హౌస్‌ను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయడంతోపాటు పిఒపితో పాటు ఆధునిక లైట్లు, నూతన ఫర్నీచర్‌లు ఏర్పాటు చేయించారు. అదే విధంగా పూర్తి స్థాయిలో పెయింట్ కూడా పూర్తి చేయడంతో జడ్పీ గెస్ట్ హౌస్‌కు నూతన కల చేకూరింది. మరమ్మత్తు పనులు పూర్తి కావడంతో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా సోమవారం గెస్ట్ హౌస్‌ను పున:ప్రారంభించనున్నారు. శిథిలావస్తకు చేరుకున్న గెస్ట్ హౌస్‌ను జడ్పీ చైర్మన్ కృషితో అందుబాటులోకి తీసుకురావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గెస్ట్ హౌస్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజాప్రతినిధులు, అధికారులకు వసతి సౌకర్యం కల్పించడం ఇబ్బందిగా మారిందని, గెస్ట్ హౌస్ అందుబాటులోకి రావడంతో ఆ సమస్య తీరిందని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

# అప్పీలు చేసుకున్న దివ్యాంగులందరికీ సెప్టెంబర్ 1న మీ ఇంటి వద్దకే పెన్షన్లు

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఆగస్టు 30 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

దివ్యాంగులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ అప్పీలు చేసుకున్న వారందరికీ సెప్టెంబర్ 1వ తేది నుంచి పింఛన్లు వారి ఇంటి వద్దకే అందించడుతాయని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 8 నెలలుగా పింఛన్లు రీ వెరిఫికేషన్ జరుగుతోందని, పూర్తి అయిన వారిలో అర్హులెవరో, అనర్హులెవరో తెలియడం జరిగిందన్నారు. ఇంకను అనర్హులని నోటీసులు అందుకున్న వారిలో అర్హులమని అప్పీల్‌కు వెళ్లేకి ప్రభుత్వం కల్పించిందన్నారు. అందులోభాగంగా దివ్యాంగులు మీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అప్పీల్ చేసుకోవాలని, 30 రోజుల్లోపు మీ అప్పీలుకు సంబంధించి వైద్య పరమైన పరిశీలన పూర్తి అయిన తర్వాత పెన్షన్ పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 40 శాతం కంటే తక్కువ ఉంటే వారికి నోటీసులు జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వారికి పింఛన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు అందాయన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందని, ఎవరికి అన్యాయం జరగకుండా ప్రతి అర్హునికి పింఛన్ చేరేలా చర్యలు తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు. ఇంకా సమస్యలు ఉ న్నవారిని వెంటనే గుర్తించి పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులను ఆదేశించారు.

# ప్రజల పాలిట ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు - ఎమ్మెల్యే రాజు



సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ ఆగస్టు 30 ప్రభాతవార్త.**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పేదల పాలిట ఆపద్బాంధవులని ఎమ్మెల్యే రాజు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 14.52 వేల విలువైన చెక్కులను 44 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒక ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు కౌన్సిలర్లు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొత్త బార్ లైసెన్సుల కేటాయింపు



కొత్త బార్ లైసెన్సులకు లాటరీ నిర్వహిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార

**అనంతపురం వైద్యం ఆగస్టు 30 ప్రభాతవార్త**
కొత్త బార్ లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ లాటరీ డ్రా ద్వారా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహారా సమక్షంలో స్థానిక జిల్లా పరిషత్తులో శనివారం జరిగింది. అనంతపురము జిల్లా లో 10 ఓపెన్ కేటగిరీ బార్లకు , 02 గీత కులాల బార్లకు 50 అప్లికేషన్లు రాగా వాటిలో డ్రా ద్వారా ఒక్కొక బార్ కు ఒకొక్క దరఖాస్తుదారుని ఎంపిక చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలోడిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ నాగ మద్దయ్య , జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి రామమోహన్ రెడ్డి,ఏఈఎస్ రేవతి అనంతపురము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, తాడిపత్రి సి.ఐ. నాయుడు, గుంతకల్లు సి.ఐ. శివ సాగర్,టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జయనాథ రెడ్డి ఎస్.ఐ.లు జయ నరసింహ, జాకీర్ హుస్సేన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ బుక్‌లెట్లు సకాలంలో ఆన్‌లైన్ చేయాలి

## -కాంప్లెక్ సమావేశాలను తనిఖీ చేసిన డిఈఓ క్రిష్టప్ప

**గోరంట్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త**
గోరంట్ల మండలంలో జరుగుతున్న 6 క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగాయి. గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని డిఈఓ క్రిష్టప్ప సందర్శించారు. ఇన్‌చార్జ్ డివైఈఓ ఎంఈఓ-1 అయిన జాన్‌రెడ్డెప్ప, మండల విద్యాధికారి గోపాల్ సందర్శించారు, ఈ సందర్భంగా డిఈఓ ఉపాధ్యాయుల సమావేశాల గురించి మాట్లాడుతూ జరుగుతున్న ఈ సమావేశంలో ప్రతి ఉపాధ్యాయుడు తప్పకుండా హాజరైన అన్ని విషయాలు చర్చించి ఆ చర్చించిన అంశాలు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ మధ్యాహ్నం 1 గంటకు హాజరై సాయంత్రం 5 గంటల వరకు సమావేశంలో పాల్గొనాలని ఎటువంటి సెలవులు ఉపయోగించు కోకూడదని తెలియచేశారు. ప్రతి ఒక్కరు ఆర్‌పిఎస్ ఇతర ఉపాధ్యాయులు చెప్పిన అంశాలు శ్రద్ధగా విని వాటిని పాఠశాలలో ఇంప్లిమెంట్ చేసి మన గోరంట్ల మండలాన్ని ఉన్నతంగా నిలపడానికి ప్రయత్నం చేయాలని తెలియచేశారు, అలాగే రెడ్డెప్ప మాట్లాడుతూ టీచర్ డైరీ మరియు అసెస్మెంట్ బుక్‌లెట్లను సకాలంలో పూర్తి చేయాలని ఎఫ్‌ఏ-1 మార్కులను సకాలంలో ఆన్‌లైన్ చేయాలని తెలియచేశారు. అలాగే వెనుకబడిన సి, డి గ్రేడ్ల పిల్లలకు రెమిడియల్ క్లాసెస్ నిర్వహించి వారిని తరువాత పరీక్షల సమయానికి తరువాత గ్రేడ్‌కు తీసుకురావటానికి ప్రయత్నం చేయాలని తెలియచేశారు. గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తప్పక అన్ని విషయాలు పాటించి విద్యార్థులు ఉన్నతికి ప్రయత్నం చేయాలని తెలియచేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఈఓ

# హంద్రీనీవా నీటితో నియోజవర్గం సస్యశ్యామలం

## జలహారతిలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**కనగానపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త**
మండలం పరిధిలోని తగరకుంట గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ వద్ద కృష్ణా జలాలు పారుతుండగా శనివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకులతో కలిసి హంద్రీనీవా కాలువ వద్ద ఆమె పూలు సమర్పించి జల హారతి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంకు హంద్రీనీవా నీళ్లు చేరుకున్న నేపథ్యంలో ఆయన ఇవాళ జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారని ఆయనకు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె అన్నారు. ఎక్కడో ఉన్న గత కొన్నేళ్లుగా మా నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు అందుతోందని.. ఇప్పుడు కూడా ప్రధాన చెరువులతో పాటు గొలుసు కట్టు చెరువులకు కూడా నీరు ఇస్తున్నామన్నారు. తమ ప్రాంత రైతులతో పాటు అన్ని ప్రాంతాల వారు సంతోషంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు. ఇప్పుడు కుప్పం ప్రాంత రైతుల ఆనందం చూస్తుంటే.. మా ప్రాంత రైతులు కూడా సంతోష పడుతున్నారన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల మండల కన్వీనర్లు యాతం పోతులయ్య, బంగారు నాగేంద్ర, పాతపాల్యం సర్పంచ్ రేవతి,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా భద్రత చేపట్టాము- జిల్లా ఎస్పీ పి.జగదీష్

- నిర్దేశిత రూట్ల ద్వారా శోభాయాత్ర కొనసాగించి కేటాయించిన ప్రాంతాలలో నిమజ్జనం చేయాలి.
- ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా... మతసామరస్యాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు.
- ప్రజలు సహకరించి అపశృతులు లేకుండా శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు ముగించాలని సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ జగదీష్.



గణేష్ నిమజ్జనం సందర్భంగా గట్టి ఏర్పాట్లలో పోలీస్ బందోబస్తు

**అనంతపురం వైద్యం ఆగస్టు 30 ప్రభాతవార్త**
అనంతపురం నగరంలో ఆదివారం జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవకమిటీలు.. మరీ ముఖ్యంగా యువత పోలీసులతో సహకరించాలని కోరారు. ఆనందంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. శోభాయాత్ర, నిమజ్జనం నేపథ్యంలో అనంతపురం పోలీస్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి నేడు వినాయక విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా అనంతపురము నగరంలో నిర్ణయించిన రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు రూట్ నెంబర్ 1 తాడిపత్రి బస్ స్టాండ్ - బసవన్నకట్ట సూర్యనగర్ సర్కిల్ సప్తగిరి సర్కిల్ వీటితో పాటుగా జేఎన్టీయూ, కలెక్టరేట్ వైపు వచ్చే విగ్రహాలు కూడా సంఘమేష్ సర్కిల్ మీదుగా సూర్య నగర్ సర్కిల్ వద్ద జాయిన్ అయ్యి, సప్తగిరి సర్కిల్ చేరుకుంటారు. అలాగే హౌసింగ్ బోర్డు, విద్యుత్ నగర్ సర్కిల్, నాయక్ నగర్, ఆదర్శ నగర్ వైపు విగ్రహాలు, అశోక్ నగర్, సాయి నగర్ ల ద్వారా నేరుగా సప్తగిరి సర్కిల్ వద్ద జాయిన్ అవుతారు. అలాగే రూట్ నెంబర్ .2 ఒకటవ రోడ్డు నుండి ఆరవ రోడ్డు వరకు మరియు రామచంద్ర నగర్ వైపు నుండి వచ్చే విగ్రహాలు సైపుల్లా ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ మీదుగా శ్రీకంఠం సర్కిల్ వద్ద జాయిన్ అయ్యి, ఎన్టీఆర్ సర్కిల్, టవర్ క్లాక్, పి టిసి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీదుగా నడిమివంక చేరుకుంటారు. అలాగే రూట్ నెం.3 రుద్రంపేట, రామ్ నగర్, లక్ష్మినగర్, శ్రీంగర్ కాలనీ ల వైపు నుండి వచ్చే విగ్రహాలు రామ్ నగర్ ఫ్లై ఓవర్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి సర్కిల్, తెలుగుతల్లి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా సప్తగిరిసర్కిల్‌వద్ద జాయిన్ అవుతా రు. నిమజ్జన ప్రదేశాలు..1) ఆత్మకూరు మండలం, పంపనూరు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ వద్ద (4 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు) 2) అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి చెక్ డ్యామ్ వద్ద (4 అడుగులలోపు ఎత్తుకలిగిన విగ్రహాలు) 3) అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి ఓల్డ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ద (4 అడుగుల లోపు ఎత్తు కలిగిన విగ్రహాలు) ఆల్ శనివారం సాయంత్రం నుండి అనంతపురం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు నియమించామని ఈ నిబంధనలు సోమవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయని అర్బన్ డిఎస్పి శ్రీనివాసరావు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి



సమావేశంలో మాట్లాడుతున్న డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి

**అనంతపురం వైద్యం ఆగస్టు 30 ప్రభాతవార్త**
జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో ఎక్కడైనా గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు ఆరోపణ వచ్చి రుజువైతే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టరీత్య కఠిన చర్యలు తప్పవనిజిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఈ.బి. దేవి హెచ్చరించారు. ఉదయంజిల్లా వైద్యఆరో గ్యశాఖకార్యాలయంలోని తన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ జిల్లాలో జరుగుతున్న బ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నెస్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యాచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగాఎట్టిపరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డి ఎం హెచ్ ఓ స్పష్టం చేశారు. ఇంకానిర్ధారణకోసంప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధితఅధికారులకు ప్రగతి నివేదికలను తీసుకొని సమీక్షించడం జరుగుతున్నదని సమావేశంలో డి ఎం హెచ్ ఓతెలిపారు. జిల్లాలో గర్భస్థపిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతనుతెలుసుకోవాలని ఆయా కుటుంబసభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు శాఖఆధ్వర్యంలో జరుగుతు న్నట్లుతెలిపారు. ఈసమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా.యుగంధర్ ,డా అనుపమ డా.నారాయణస్వామి , డా శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డా.రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మశ్రీ,పాథాలజీ నిపుణులు డా .దీప్తి , స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , రెడ్స్ సమస్థా అనిత ,ఐసిడిఎస్ వెంకటేశ్వరి,డెమో త్యాగరాజు, డిప్యూటీహెచ్‌ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా బదిలీల దరఖాస్తులు పరిశీలన

**అనంతపురంన్యూటౌన్,ఆగస్టు 30 ప్రభాతవార్త**
ఉపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీల దరఖాస్తులను శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక టీం ద్వారా పరిశీలన చేయడం జరిగింది. మొత్తం 52 దరఖాస్తులు వచ్చాయని, అందులో హెచ్‌ఎం నాలుగు, ఎస్ జి టి 28, స్కూల్ అసిస్టెంట్ 20 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు తెలిపారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న టీం సభ్యులు